క్లుప్తంగా

ఈజీఎస్ టీఏల సస్పెన్షన్

కెరమెరి(ఆసిఫాబాద్): ఉపాధిహామీ పథకంలో పని చేస్తున్న టెక్నికల్ అసిస్టెంట్లు రవీందర్, ధరంసింగ్‌లను విధుల నుంచి తొలగిస్తూ డీఆర్‌డీవో సురేందర్ ఉత్తర్వులు జారీ చేశారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో శనివారం ప్రజావేదిక నిర్వహించిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా సామాజిక తనిఖీ బృందం సభ్యులు క్షేత్రస్థాయిలో చేపట్టిన పనుల కొలతల్లో తేడాలు ఉన్నాయని డీఆర్‌డీవో దృష్టికి తీసుకెళ్లారు. ఆదివారం ఇద్దరు టీఏలను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

కాగజ్‌నగర్‌రూరల్: పట్టణంలోని 33/11 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్‌లో మరమ్మతు పనుల వల్ల సోమవారం సర్‌సిల్క్‌కాలనీ, పెట్రోల్‌పంపు, స్టేషన్ రోడ్డు, ఓల్డ్‌కాలనీ ఏరియాలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని విద్యుత్ శాఖ ఏఈ కమలాకర్ తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని, విద్యుత్ వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

ఖర్జెల్లిలో బోనాల పండుగ

చింతలమానెపల్లి: మండలంలోని ఖర్జెల్లి గ్రామంలో ఆదివారం గ్రామస్తులు బోనాల పండుగ నిర్వహించారు. ఏటా వర్షాకాలం ఆరంభమయ్యే ముందు విత్తనాల పండుగను పురస్కరించుకుని బోనాల పండుగను గ్రామస్తులు నిర్వహిస్తున్నారు. బోనాల పండుగ సందర్భంగా గ్రామంలోని మహిళలు బోనాలతో ఊరేగింపు నిర్వహించారు. శివసత్తులు పూనకాలు, వాయిద్యాలతో మొక్కుకున్నారు. స్థానిక లక్ష్మి అమ్మవారి అలయం వద్ద బోనాలు సమర్పించుకున్నారు. గ్రామం పాడి పంటలతో క్షేమంగా ఉండాలని మొక్కుకున్నారు.

విత్తనాల కోసం బారులు

బేల: మండల కేంద్రంలోని విత్తన కేంద్రాల వద్ద ఆదివారం రాశి 659 రకం విత్తనాల కోసం రైతులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. ఈ సందర్భంగా విత్తన విక్రయ కేంద్రాల డిస్ట్రిబ్యూటర్‌లు, డీలర్‌లు పట్టాపాస్‌బుక్, ఆధార్ కార్డుల ఆధారంగా ప్రతీ రైతుకు రెండు చొప్పున మొత్తం 2,273 విత్తనాల ప్యాకెట్లు పంపిణీ చేశారు. తహసీల్దార్ సవాయిసింగ్, మండల వ్యవసాయాధికారి సంధ్యారాణి, ఎస్సై రాధిక పరిశీలించారు.

తాంసి: తాంసి, భీంపూర్ మండలాల్లో ఆదివారం రైతులకు రాశి 659 విత్తనాల పంపిణీ చేశారు. తాంసి మండల కేంద్రంలో రెండు దుకాణాల్లో విక్రయించగా.. భీంపూర్ మండల కేంద్రంలో ఐదు షాపుల్లో రైతులకు అందజేశారు. ఏవో రవీందర్ విత్తనాల పంపిణీ ప్రక్రియను పరిశీలించి విత్తన షాప్‌లో ఏఈవోలను అందుబాటులో ఉంచి పంపిణీ చేశారు. తాంసి మండలంలో 528 విత్తన బ్యాగులను 128 మంది రైతులకు, భీంపూర్ మండలంలో 1760 విత్తన సంచులను 644 మంది రైతులకు అందజేసినట్లు ఏవో రవీందర్ తెలిపారు.

ఎమ్మెల్సీ గెలుపుపై బీఆర్‌ఎస్ సంబురాలు

ఆదిలాబాద్‌టౌన్: మహబూబ్‌నగర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ అభ్యర్థి నవీన్‌కుమార్ రెడ్డి విజయం సాధించడంపై బీఆర్‌ఎస్ నాయకులు సంబురాలు జరుపుకున్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయం వద్ద బాణసంచాలు పేల్చి స్వీట్లు పంచిపెట్టారు. ఆదిలాబాద్ మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఆరు నెలల కాలంలోనే ప్రజల్లో వ్యతిరేకత వచ్చిందన్నారు. ఇందుకు తాజా ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలే నిదర్శనమన్నారు. పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు విజ్జగిరి నారాయణ, సుధాకర్, భూమన్న, శ్రీ నివాస్, అశోక్ స్వామి, లస్మన్న, రమేశ్, ఆశన్న, రాము, ఉదయ్, తులసీ, కరుణ పాల్గొన్నారు.

భవిష్యత్‌లో ఉన్నతస్థానంలో నిలవాలి

తలమడుగు: విద్యార్థులు బాగా చదివి భవిష్యత్‌లో ఉన్నత స్థానంలో నిలవాలని మాల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు అల్లూరి భూమన్న అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జెడ్పీ ఉన్నత పాఠశాలలో పదో తరగతి ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు మాల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో అభినందన కార్యక్రమం నిర్వహించారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను అభినందిస్తూ మోడల్స్, ప్రశంసా పత్రాలు అందజేశారు. కష్టపడి చదివితే మంచి ఫలితాలు సాధించవచ్చు అన్నారు. కార్యక్రమంలో మాల సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు క్రాంతి, ముల్కల రాజేశ్వర్,మెట్టె కిరణ్, మల్లన్న, విజయ్ బాబు, ప్రకాష్ పాల్గొన్నారు.

ముమ్మరంగా పారిశుధ్య పనులు

ఇంద్రవెల్లి: మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో ఆదివారం పారిశుధ్య పనులు ముమ్మరంగా చేపట్టారు. ఇంద్రవెల్లి మండల కేంద్రంలోని మేజర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో ఈవో సంజీవ్‌రావు దగ్గరుండి పారిశుధ్య పనులు చేపట్టారు.

జయ జయహే తెలంగాణ

- ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం
- వేడుకల్లో పాల్గొన్న అధికారులు

కాగజ్‌నగర్‌రూరల్: తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలను ఆదివారం కాగజ్‌నగర్ పట్టణం, మండలంలో ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని సర్‌సిల్క్‌కాలనీలో గల ఎమ్మెల్యే నివాసంలో ఎమ్మెల్యే హరీశ్‌బాబు, తెలంగాణ తల్లి విగ్రహం వద్ద బీజేపీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్, రాజీవ్ గాంధీ చౌరస్తాలో బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు షబ్బీర్ హుస్సేన్, శ్యాంరావు, బస్టాండ్ సమీపంలో కాంగ్రెస్ పార్టీ నాయకుడు మాజీ జడ్పీచైర్మన్ సిడాం గణపతి జాతీయ జెండా ఎగురవేశారు. ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో సురేశ్, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ కిరణ్‌కుమార్, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ శంకర్, ట్రాన్స్‌కో కార్యాలయంలో డీఈ నాగరాజు, డీఎస్పీ కార్యాలయంలో డీఎస్పీ కరుణాకర్, సీఐ కార్యాలయంలో సీఐ శంకరయ్య, రూరల్ పోలీస్‌స్టేషన్‌లో సీఐ రాంబాబు జాతీయ జెండా ఎగురవేశారు.

జైనూర్: తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడి దశాబ్దకాలం పూర్తయిందని ఎస్సై సందీప్‌కుమార్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని పోలీసు స్టేషన్‌లో పోలీసులతో కలిసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లోని ప్రభుత్వ కార్యాలయాల్లో తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.

సిర్పూర్(టి): మండలంలోని ప్రభుత్వ కార్యాలయాల్లో, ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో ఆదివారం తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని జూనియర్ సివిల్ కోర్టులో మెజిస్ట్రేట్ అజయ్ ఉల్లం, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ ఈర్ల సత్యనారాయణ, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ శ్రీనివాస్, పోలీసుస్టేషన్‌లో ఎస్సై రమేశ్‌లు జెండా ఆవిష్కరణ చేశారు. ఎంపీడీవో సత్యనారాయణ, ఏపీఎం దుర్గయ్య, ఏవో మధులత నాయకులు పాల్గొన్నారు.

కెరమెరి: దశాబ్ది ఉత్సవాల సందర్భంగా ఆదివారం మండలంలోని వివిధ ప్రభుత్వ కార్యాలయాలతో పాటు, పాఠశాలల్లో, గ్రామ పంచాయతీల్లో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ దత్తుప్రసాద్, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ పెందోర్ మోతీరాం, పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై విజయ్, ఎఫ్‌ఆర్‌వో కార్యాలయంలో మజరొద్దీన్, ఐకేపీలో జగదీశ్వర్, ఎంఆర్సీలో సీసీవో మహేందర్, కెరమెరి, గోయగాం ఉన్నత పాఠశాలల్లో హెచ్‌ఎం ప్రకాశ్, చంద్రశేఖర్ త్రివర్ణ పతాకం ఎగురవేసి జాతీయ గీతం ఆలపించగా, అన్ని గ్రామ పంచాయతీల్లో ప్రత్యేకాధికారులు, గ్రామ కార్యదర్శులు జెండాలు ఆవిష్కరించారు. జెడ్పీటీసీ దుర్పత బాయి, వైస్‌ఎంపీపీ అబ్దుల్ కలాం, ఎంపీడీవో అంజద్‌పాషా, ఎంపీటీసీలు, నాయకులు పాల్గొన్నారు.



పెంచికల్‌పేట్: జెండా ఆవిష్కరిస్తున్న తహసీల్దార్ వెంకటేశ్వర్ రావు



దహెగాం: జెండా ఆవిష్కరిస్తున్న ఎంపీపీ



తిర్యాణి: ఎంపీడీవో కార్యాలయంలో..

లింగాపూర్: మండలకేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో ఉన్న ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ పాఠశాలల్లో ఆదివారం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.

ఆసిఫాబాద్‌రూరల్: తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆదివారం మండలంలోని అన్ని గ్రామ పంచాయతీ, ప్రభుత్వ పాఠశాలల్లో జాతీయ జెండా ఎగురవేశారు. పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు, గ్రామ పంచాయతీల్లో కార్యదర్శులు గ్రామాల్లో పార్టీల నాయకులు ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించారు. రైతు వేదికలో ఏఈవో జెండా ఎగురవేశారు.

పెంచికల్‌పేట్: తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలను మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో ఆదివారం ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ వెంకటేశ్వర్‌రావు, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో అల్బర్ట్, అటవీశాఖ కార్యాలయంలో ఎఫ్‌ఆర్‌వో సుధాకర్, పీహెచ్‌సీలో డా.అరహీన్, మండల విద్యావనరుల కేంద్రంలో ఎంఈవో రమేశ్‌బాబు, ఎల్కపల్లి పంచాయతీలో ప్రత్యేక అధికారి గంగాసింగ్, కేజీబీవీలో ఎస్‌వో కవిత, జెడ్పీఎస్‌ఎస్ పెంచికల్‌పేట్‌లో హెచ్‌ఎం విజయనిర్మల గ్రామపంచాయతీ కార్యాలయాల్లో ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయులు జాతీయ జెండా ఆవిష్కరించారు.

దహెగాం: మండల కేంద్రంలో తెలంగాణ అవతరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ సులోచన, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ కవిత, పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై రాజు, పీఏసీఎస్‌లో చైర్మన్ తిరుపతిగౌడ్, ఎంఆర్‌సీలో ఎంఐఎస్ రాజేశ్, విద్యుత్‌శాఖ కార్యాలయంలో ఏఈ రవీందర్, ప్రెస్‌క్లబ్‌లో జెడ్పీటీసీ తాళ్లపల్లి రామారావు, పంచాయతీ కార్యాలయంలో కార్యదర్శి ప్రణీత్‌బాబు, పీహెచ్‌సీలో డాక్టర్ అశ్విని, పశువైద్యశాలలో డా. శ్రవణ్, కేజీబీవీలో ఎస్‌వో రిజ్వానా జాతీయ జెండాలు ఆవిష్కరించారు.

వాంకిడి: మండలంలోని తహసీల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వో రోహిత్, ప్రజాపరిషత్ కార్యాలయంలో మండల అధ్యక్షురాలు విమలబాయి, జూనియర్ కళాశాలలో ఎన్‌ఎస్‌ఎస్ పీవో చంద్రయ్య, పాఠశాలల్లో, పంచాయతీ కార్యాలయాల్లో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భవ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.

ఆసిఫాబాద్: తెలంగాణ నవశకానికి నాంది పలుకుతూ తెలంగాణ రాష్ట్రం సిద్ధించి 11వ సంవత్సరంలోకి అడుగిడుతున్న సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో ఆవిర్భావ వేడుకలు జరుపుకున్నారు. జిల్లా కేంద్రంలోని అమరవీరుల స్తూపం వద్ద పార్టీ నాయకులు నివాళులర్పించారు. పార్టీ మండల అధ్యక్షుడు చరణ్, రూప్‌నర్ రమేశ్, బాలేశ్వర్ గౌడ్, మల్లేశ్, గుండ శ్యాం, లోకేశ్, మారుతి, కలీం, అమాన్, పాల్గొన్నారు.

తిర్యాణి: తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలతో పాటు పాఠశాలల్లో జాతీయ జెండా ఆవిష్కరించి వేడుకలు నిర్వహించారు. ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ మర్సుకోల శ్రీదేవి, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ సునీల్ కుమార్, వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఏవో తిరుమలేశ్వర్, ప్రాథమిక సహకార సంఘం కార్యాలయంలో చైర్మన్ చుంచు శ్రీనివాస్ జెండాలు ఎగురవేశారు.

బెజ్జూర్: మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై విక్రమ్, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ భూమేశ్వర్, ఎఫ్‌ఆర్‌వో కార్యాలయంలో రేంజ్ అధికారి దయాకర్, గ్రామపంచాయతీ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శి తుకారాం, బీజేపీ కార్యాలయంలో సామల తిరుపతి, ఆయా గ్రామపంచాయతీ కార్యాలయాల ముందు పంచాయతీ కార్యదర్శులు, ఆయా ప్రభుత్వ పాఠశాలల్లో సంబంధిత అధికారులు జెండాలు ఆవిష్కరించారు.

రెబ్బెన: మండలంలో ఆదివారం నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు అంబరాన్నంటాయి. అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో జాతీయ జెండాలు ఆవిష్కరించారు. ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ సౌందర్య, తహసీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్ వరలక్ష్మి, పీఏసీఎస్‌లో చైర్మన్ సంజీవ్‌కుమార్, పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై చంద్రశేఖర్, పీహెచ్‌సీలో డాక్టర్ సుజిత్, సబ్‌స్టేషన్‌లో ఏఈ ఇమ్రాన్, గోలేటి టౌన్‌షిప్‌లోని ఏఐటీయూసీ కార్యాలయంలో బ్రాంచి కార్యదర్శి ఎస్.తిరుపతి, టీబీజీకేఎస్ కార్యాలయంలో మాజీ జెడ్పీటీసీ బాబురావు, ఐఎన్‌టీయూసీ కార్యాలయం వద్ద ఏరియా ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు.

కౌటాల: తెలంగాణ రాష్ట్ర 10వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆదివారం మండల కేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో వేడుకలు నిర్వహించారు. మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో జాతీయ పతాకావిష్కరణ చేశారు. కౌటాల పంచాయతీ కార్యదర్శి సాయికృష్ణ, ఎంఈవో సోమయ్య, వ్యవసాయ ప్రాథమిక సహకార సంఘం చైర్మన్ మాంతయ్య, ఏవో రాజేశ్, ఎంపీపీ విశ్వనాథ్, తహసీల్దార్ పుష్పలత వారి కార్యాలయాల్లో జాతీయ పతకాన్ని ఎగుర వేశారు. జెడ్పీటీసీ డొంగ్రే అనూష, ఎంపీడీవో నస్రుల్లా ఖాన్, ఎంపీటీసీ మనీష్, శిరీష, సీఈవో రాజేశ్ తదితరులు పాల్గొన్నారు.

చింతలమానెపల్లి: మండలంలో ఆదివారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండలంలోని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో జెండా ఆవిష్కరించారు. తహసీల్దార్ నాగరాజు గౌడ్, ఎంపీపీ డుబ్బుల నానయ్య, ఎస్సై నరేశ్‌లు వారి కార్యాలయాల్లో వేడుకలు నిర్వహించారు. జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు జయరాజ్, కేతిని ఆశ్రమ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు కన్నయ్య, బాబాపూర్ బాలికల ఆశ్రమ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు అశోక్, గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో పంచాయతీ కార్యదర్శులు జెండాలు ఆవిష్కరించారు. వేడుకల్లో ఎంపీడీవో కోట ప్రసాద్, ఆర్‌ఐలు జాఫర్ తదితరులు పాల్గొన్నారు.



కెరమెరి: తహసీల్దార్ కార్యాలయంలో..



లింగాపూర్: మండలకేంద్రంలో జెండా ఆవిష్కరిస్తున్న తహసీల్దార్



ఆసిఫాబాద్‌రూరల్: వేడుకల్లో అధికారులు



ఆసిఫాబాద్: అమరవీరుల స్తూపం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు



జైనూర్‌లో..



బెజ్జూర్: జాతీయ జెండా ఆవిష్కరిస్తున్న తిరుపతి



కౌటాల: ఎంపీడీవో కార్యాలయంలో..



పూలమాల వేస్తున్న ఎమ్మెల్యే హరీశ్‌బాబు



రెబ్బెన: గోలేటి టీబీజీకేఎస్ కార్యాలయం వద్ద..

రేషన్ బియ్యం కొనుగోలు చేస్తే చర్యలు

రెబ్బెన: రేషన్‌కార్డు లబ్ధిదారుల నుంచి బియ్యం కొనుగోలు చేస్తే కఠిన చర్యలు తప్పవని సీఐ చిట్టిబాబు, ఎన్‌ఫోర్స్‌మెంట్ డీటీలు శ్రీనివాస్, రాజ్‌కుమార్‌లు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని షాప్ నంబర్ 4, షాప్ నంబర్ 22లో పోలీసులు, ఎన్‌ఫోర్స్‌మెంట్ శాఖ సంయుక్తంగా దాడులు నిర్వహించారు. ఈసందర్భంగా రెండు షాపుల్లో బియ్యం స్టాక్ రికార్డులు పరిశీలించగా షాప్ నంబర్ 4లో ఉండాల్సిన స్టాక్ కంటే అధికంగా 9 క్వింటాళ్ల బియ్యం ఉండటంతో పాటు, షాప్ నంబర్ 22లో స్టాక్ కంటే సుమారు 11 క్వింటాళ్ల బియ్యం అదనంగా ఉన్నట్లు గుర్తించారు. అదనంగా ఉన్న బియ్యాన్ని సీజ్ చేసి షాపు యజమానులతో పాటు నిర్వాహకులపై కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. ప్రభుత్వం సరాఫరా చేసే రేషన్‌బియ్యాన్ని తప్పనిసరిగా లబ్ధిదారులకు అందించాలని, బయటివారికి విక్రయిస్తే షాపులను సీజ్ చేస్తామని హెచ్చరించారు.



రేషన్‌షాపు తనిఖీ చేస్తున్న అధికారులు

'ఉద్యమకారుల త్యాగాలు మరువలేనివి'

రెబ్బెన: తెలంగాణ రాష్ట్ర సాధనలో అమరవీరులు, ఉద్యమకారుల త్యాగాలు మరువలేనివని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఉమ్మడి జిల్లా కోఆర్డినేటర్ దుర్గం రవీందర్, గోలేటి సోషల్ వెల్ఫేర్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షుడు వసీంలు అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని ఆదివారం గోలేటి టౌన్‌షిప్‌లో తెలంగాణ ఉద్యమకారులను శాలువాలతో సన్మానించారు. వారు మాట్లాడుతూ రాష్ట్ర సాధన ఉద్యమంలో విద్యార్థులు, యువకులు, కార్మికులు, కర్షకులు, ఉద్యోగులు అన్ని వర్గాల ప్రజలు అనేక పోరాటాలు, త్యాగాలు చేసి రాష్ట్రాన్ని సాధించుకున్నారన్నారు. కార్యక్రమంలో ఉద్యమకారులు అజ్మీర బాబురావు, తోట లక్ష్మణ్, బోగే ఉపేందర్, వామన్, వినోద్ జైస్వాల్, వెల్ఫేర్ సొసైటీ సభ్యులు వసీం, మోయిజ్, శ్రీనివాస్, హుస్సేన్, సుగ్రీవులు పాల్గొన్నారు.



ఉద్యమకారులను సన్మానిస్తున్న సోషల్ వెల్ఫేర్ సొసైటీ సభ్యులు

'పోడు రైతులకు అన్యాయం చేయొద్దు'

ఆసిఫాబాద్: పోడు రైతులకు అన్యాయం చేయొద్దని సీపీఎం (ఎంఎల్) న్యూడెమోక్రసీ పార్టీ రాష్ట్ర కార్యదర్శి చాంద్ పాషా అన్నారు. ఆదివారం మండలంలోని దానపూర్ గ్రామంలో పోడు వ్యవసాయం చేసుకుంటున్న రైతులను కలిసి భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన అటవీ హక్కుల చట్టం 2006 ప్రకారం సర్వే చేసి పోడు భూములకు వెంటనే పట్టాలు ఇవ్వాలన్నారు. దానాపూర్ గ్రామంలో గత 50 సంవత్సరాల నుంచి 40 కుటుంబాలు 150 ఎకరాల భూమిని సాగు చేసుకుంటున్నారని తెలిపారు. ఇటీవల అటవీ శాఖ అధికారుల భూముల సర్వే కోసం వస్తే గ్రామస్తులు అడ్డుకున్నారన్నారు. సాగు చేస్తున్న రైతుల భూములను తీసుకోవడం సరికాదని, రైతులకు అన్యాయం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. నాయకులు తిరుపతి, శ్రీనివాస్, పోచ్చన్న తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న నాయకులు

తోప్‌బలి భీం దేవునికి పూజలు



పూజలు చేస్తున్న కటోడా, భక్తులు

కెరమెరి: మండలంలోని కల్లెగాం గ్రామ సమీపంలో ఉన్న ఆలయంలో ఆదివారం కొలాం ఆదివాసీలు తోప్‌బలి భీం దేవునికి భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. ఉదయం నుంచి ప్రారంభమైన పూజలు మధ్యాహ్నం వరకు కొనసాగాయి. గ్రామానికి చెందిన చిన్నా, పెద్ద అనే తారతమ్యం లేకుండా దేవున్ని మొక్కుకున్నారు. వానాకాలం సీజన్ ప్రారంభమైందని విత్తనాలు వేసే సమయం సమీపించడంతో కులదైవం తోప్‌బలి భీం దేవునికి విత్తనాలు చూపెట్టి, ఆ విత్తనాలనే పొలాల్లో చల్లుతామని కటోడా ఆత్రం భీము తెలిపారు. ఆత్రం మోతీరాం, ఆత్రం ఆనంద్‌రావు, ఆత్రం భీంరావు తదితరులు ఉన్నారు.

అమ్మవారి సన్నిధిలో భక్తుల సందడి

రెబ్బెన: మండలంలోని ఇందిరానగర్‌లో గల కనకదుర్గాదేవీ, స్వయంభూ మహంకాళి ఆలయంలో ఆదివారం భక్తుల సందడి నెలకొంది. మండలంలోని భక్తులతో పాటు చుట్టు పక్కల గ్రామాల నుంచి తరలివచ్చిన భక్తులు అమ్మవారిని ద ర్శించుకొని ప్రత్యేక పూజలు చేశా రు. పట్టువస్త్రాలు, ఒడిబియ్యం, నైవేద్యాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. మొక్కులో భాగంగా పలువురు భక్తులు అమ్మవారికి తలనీలాలు సమర్పించారు. కోరికలు తీరాలని అమ్మవారికి ముడుపులు కట్టారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకుడు దేవార వినోద్ భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు.



కొబ్బరికాయలు కొడుతున్న భక్తులు

అస్తవ్యస్తంగా డ్రెయినేజీ



చెత్తాచెదారంతో నిండిన డ్రెయినేజీ

ఆసిఫాబాద్‌అర్బన్: జిల్లా కేంద్రంలోని పొట్టిశ్రీరాములు చౌక్ మూలమలుపు, మహాలక్ష్మి ఆలయం ఎదుట ఉన్న డ్రెయినేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారింది. మురుగు నీరు రోడ్డుపైనే పారుతుండడంతో స్థానికులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు. నిత్యం ఆలయానికి వెళ్లే భక్తులు మురికికాలువ దాటుతూ వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. మున్సిపాలిటీ అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారని కాలనీవాసులు ఆరోపిస్తున్నారు. అధికారులు స్పందించి సమస్య పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.



రోడ్డుపై పారుతున్న మురుగునీరు